తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1986 మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

# మాకు రావు 'మీ కథలు'

బద్వేలి రమేష్

కాన్వెంటు నుంచి వస్తూనే విద్య అమ్మ కోసం చూసింది. సుధాదేవి ఏదో నవల చదువుతూంది.

''అమ్మా!''

''మమ్మీ అని పిలు, లేకుంటే డాడీ యాంగ్రీ అవుతారు'' చిరుబురు మంది సుధాదేవి.

''అలాగే మమ్మీ! మా స్కూల్లో ఒక పోటీ పెట్టారు. మంచి కథ చెబితే ప్రైజు ఇస్తారట.''

''అలాగా''

'అందుకే మమ్మీ నాకు ఏదైనా మంచి కథ చెప్ప''

''ఆలోచిస్తా, ఎప్పుడు?''

''మా మంచి మమ్మీ, ఎల్లుండే'' బయటికి తుర్రుమంది విద్య.

సుధా దేవి నవల ముగించి 'అమ్మయ్య' నిట్టూర్చింది. 'అబ్బ! ఎంత సస్పెన్స్‌లో ముంచెత్తాడు రచయిత' అనుకొంది.

సమయం ఆరు.

'విద్యా' బిగ్గరగా పిలిచింది సుధా దేవి. బయట ఆడుకొంటున్న విద్య పరుగున లోపలికి వచ్చింది. సగం ఆటలో పిలిచిందన్న కోపం ఆ పాపలో స్పష్టంగా కన్పిస్తూంది.

''సాయంత్రమైపోయినా నీవూ నీ వెధవ ఆటలు. కాస్త మొగం కడుక్కొని చదువుకో. నిన్ను ఏ ప్రైవేటుకో వేయాలి.'' ఆ తర్వాత ఆమె తన భర్త మీద మంత్రాలు చదవసాగింది.

''ఆఫీసు నుంచి నేరుగా ఇంటికి తగలడితేనేం. మహారాజుకి షికార్లు కావాలి'' ఇలా తిట్టుకు పోతూంది ఆమె.

ఆ ధాటికి భయపడి విద్య మొగం కడుక్కొని, తుడుచుకొని మొగానికి పౌడర్ తప తప కొట్టుకొంది. ముందు బోలెడు పుస్తకాలేసుకొని ఏదో రాయడానికి మొదలుపెట్టింది.

రెండు నిమిషాలు రాసిందో లేదో చప్పున లేచి తల్లి దగ్గరకు వచ్చి ''మమ్మీ! స్టోరీ చెబ్తావా?'' అడిగింది.

''రాత్రికి కర్రీ ఏం చేయాలో తోచక ఛస్తున్నాను. నీకు భలే కథ కావాలి. చదువుకో పోవే'' కసిరింది సుధా దేవి.

విద్య మొగం చిన్నబుచ్చుకొని తనకున్న గంపెడు హోం వర్క్‌ని తలుచుకొని భయం కలిగి మళ్ళీ రాసుకోవడం మొదలెట్టింది.

ఈలోగా పక్కింటి విమల రావడంతో, కప్పు కాఫీ యిచ్చి కబుర్లలోకి దింపుకొంది సుధాదేవి. వారు ఈ వారంలో చదివిన నాలుగు సీరియల్స్, ఆరు నవలల గురించి తిరగతోడారు. తల్లి పిలుపుకి మధ్యలో వచ్చి కాఫీ తాగి వెళుతున్న విద్యను చూసి కథల పోటీ గురించి స్నేహితు



రాలితో ప్రస్తావించింది సుధాదేవి. అంతసేపు సాహిత్యమంతా మథించినట్టు మాటలు కోటలు దాటించిన విమల 'ఏదో ఒకటి చెబితే పోలా' అని ఎగతాళి చేసింది. ఈ మాట చెవినబడిన విద్యకి భలే కోపం వచ్చింది.

రాత్రి భోజనం వేళ.

విద్యకి చెరోపక్క తండ్రి, మేనమామ రవి కూర్చుని వున్నారు. రవి కాలేజీలో బి.ఏ.చదువుతున్నాడు.

సుధాదేవి భోజనం వడ్డిస్తూ 'విద్యకి ఏదైనా మంచి కథ చెప్పండి'అంటూ విషయంచెప్పింది.

"నీవే చెప్పు పగలంతా అన్ని పుస్తకాలు చదువుతున్నావుగా!" చటుక్కున శ్రీపతి అనగానే, దానికి ఆమె మూతి బిగించింది.

"బుద్ధి లేక అడిగాలే"

వాతావరణం సీరియస్ అవకుండా రవి "నే చెబ్తా విద్దూ" బరువు నెత్తిన వేసికొన్నాడు.

భోజనం అయాక అతడు బుర్ర బద్దలు చేసికొని విప్లవ కథ, ఆ కథ అని గంట సేపు చెప్పాడు. విద్య నీరసంగా వుండిపోయింది.

మరుసటి రోజు బడినుంచి రాగానే "మంచి కథ చెప్పు మమ్మీ" అని విద్య తల్లి ముట్టూరా

## నీవు

వేచియున్నాను
ఎన్నాళ్లుగానో నీ రాక కోసం
నా మది చీకట్లను
పార్రదోలే
నీ దరహాసం కోసం

— గొట్టిపర్తి యాదగిరిరావు

తిర గసాగింది.

పేపర్ చదువుతూన్న శ్రీపతి నవ్వుతూ "మీ నాన్నమ్మ వుంటే నీకు మంచి కథ చెప్పేది" విద్యని దగ్గరకి తీసుకొంటూఅనగానే సుధాదేవి గయ్‌మని లేచింది.

"నేనేం ఆవిణ్ణే తరిమానా ? ఆవిడకి ఎంతయినా పెద్ద కొడుకు కోడలంటేనే ఇది" అంటూ కళ్ళ నీళ్ళు తిప్పింది.

విద్య మెల్లగా ఇంటి ముంగిట నిలుచుంది.

ఆ పాపకి నాన్నమ్మ గుర్తుకి వచ్చింది. 'తనకు మరీ చిన్నప్పుడు ఎంత తియ్యగా కథలు చెప్పేది. ఆ మెత్తని స్పర్శ, ఆ మాటల్లో అనురాగం' విద్య కనులలో నీరు తిరిగింది.

"రావే ఇక్కడ నిలుచుని ఏం చేస్తున్నావు?" తల్లి పిలిచింది.

"నాన్నమ్మ రాదా?"

"ఏం! ఆ చచ్చు కథలు కావాలీ, నే చెబ్తాగా కొత్త కథలు" లోపలికి తీసికెళ్ళింది సుధాదేవి.

కథ చెప్పాలని ఆమె యత్నించి ఏదో చెప్పినా అది అసంతృప్తిగా వుంది.

"మమ్మీ! నాకే కథ వద్దు" అని నిద్రలోకి జారిపోయింది విద్య.

"బడిలో చదువు చెప్పక వెధవ కథలు" ఇంగితం లేకుండా గొణిగింది సుధాదేవి.

ఆరోజు బడి నుంచి కొస్త ఆలస్యంగా వచ్చిన విద్య సంతోషంగా తనకి ప్రత్యేక బహుమతి వచ్చిందని తల్లితో అంది.

"ఏం కథ చెప్పావే?" అడిగింది సుధాదేవి.

విద్య తనే కథా చెప్పలేదని, ఈ రెండు రోజులు కథకై పడిన పాట్లు పూస గుచ్చి కథలా చెప్పానని అంది.


నూతన యవ్వనం పొందండి

సంతానవంతులుకండి!



చర్మ వ్యాధులనుండి
విముక్తులుకండి!

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేక పోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు, మొదలగు సమస్త దీర్ఘ వ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.

క్యాంపులు:* ప్రతి ఆదివారం భీమవరం-షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు.
* ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి-హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.

డా డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ - 521 301

ఫోన్స్ : ఆఫీసు : 522 నివాసం : 540



వనితాజ్యోతి

సచిత్ర మాసపత్రిక

వనితాభ్యుదయానికి
అత్యున్నత రాజపథం
'వనితాజ్యోతి' నెలనెలా
పఠనం





వనితల
మనోభావాలను
ప్రతిబింబిస్తూ
మిమ్ములరిస్తున్న
ఉత్తమ శ్రేణి పత్రిక